# పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS

Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,

శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా

*సర్క్యులర్ నెం. 450/D2/NUHM/2014-15, తేది01.11.2017*

**విషయము:** మెప్మా - హెల్త్&న్యూట్రిషన్ – శిక్షణ పొందిన ఎంపికైన హెల్త్ రిసోర్స్ పర్సన్ (HRP)ల సేవలను వినియోగించుకొనుటకు–మార్గదర్శకాలు జారీచేయుట – గురించి

**సూచిక:** 1. జిల్లా పథక సంచాలకులను ఉద్దేశించి మిషన్ డైరెక్టర్ వారి ఉత్తర్వు సర్కులర్ నెం. 450/D2/NUHM/2014-15, తేది 24.09.2017.

2. జిల్లా పథక సంచాలకులను ఉద్దేశించి మిషన్ డైరెక్టర్ వారి ఉత్తర్వు సర్క్యులర్ నెం.450 / D2/NUHM/2014 తేది: 09 .03 2017.

పైన తెలిపిన సూచికలలో ప్రతీ 15 ఎస్.ఎల్.ఎఫ్.లకు హెల్త్ రిసోర్స్ పర్సన్ లను 1:3 నిష్పత్తిలో గుర్తించుటకు మార్గదర్శకాలను జారీచేయడమైనది మరియు శిక్షణలను పూర్తిచేసిన వారి నుండి చురుకైన మరియు అనుభవజ్ఞులైన HRP ని ఎంపిక చేసి పంపబడు ప్రక్రియ జరుగుచున్నది.

జిల్లాలోని అన్ని మునిసిపాలిటిలలో HRP శిక్షణలు పూర్తి చేసుకుని అందులో ఎంపిక కాబడిన HRP జాబితా ప్రాజెక్ట్ డైరెక్టర్ కు అందిన వెంటనే వారితో ఒక సమావేశమును ఏర్పాటు చేయవలెను. ఆ సమావేశమునందు ఈ క్రింది విషయములును సూచించవలెను.

1. ఎంపిక చేయబడిన హెల్త్ రిసోర్స్ పర్సన్ (HRP) కు 15 ఎస్.ఎల్.ఎఫ్.లను/30 మహిళా ఆరోగ్య సమితులను కేటాయించాలి.
2. ప్రతీ ఒక్కరి బ్యాంకు ఎకౌంటు నెంబర్, IFSC కోడ్ మరియు ఆదార్ కార్డు నెంబర్ ను తీసుకుని వారి పూర్తి వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ సంతకంతో MD మెప్మా వారికి పంపవలెను.
3. HRP లకు కేటాయించిన ఎస్.ఎల్.ఎఫ్. పరిధిలోని కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో ULB స్థాయిలో ఒక సమావేశము ఏర్పాటుచేసి మహిళా ఆరోగ్య సమితుల బలోపేతంలో HRPల పాత్రపై CO మరియు TMC/CMM లకు అవగాహన కల్పించాలి.

4. ఎంపిక కాబడిన HRP లకు వాయిదా పద్దతులలో చెల్లించే విధంగా లోన్ లో ట్యాబ్ ను కొనివ్వవలెను. ది.09.08.2017 నాడు విడుదలచేసిన Cir.Roc.No3/MIS/MEPMA/2017. Dt.09.08.2017, ప్రకారం COలకు ట్యాబ్ ఇప్పించిన విధముగానే HRPలకు కూడా ట్యాబ్ లను ఇప్పించవలెను. దీనికొరకు నెలకు రూ.350/-లు ఇంటర్నెట్ ఛార్జ్ మరియు రూ.500/-లు ట్యాబ్ అద్దె కొరకు AWFP లోని GB312-4-22-60 నుండి చెల్లించవలెను. ఈ విధముగా 24 నెలలు చెల్లించవలెను.
5. నెలవారీ పనిని సంబంధిత CO/TMC/CMM సహకారంతో ఆన్-లైన్ రిపోర్ట్ చేసే విధానమును తెలియపరచ వలెను.మరియు ప్రతీ నెలా తప్పక జరిగేలా నిర్ధారించుకోవలెను. ఆన్-లైన్ నివేదిక ఆధారముగానే గౌరవ వేతన మదింపు జరుగుతుంది.
6. ప్రతీ నెలా 20వ తేదీ లోపు HRP పనిచేసిన నివేదిక నిర్ణీత పత్రం ద్వారా H&N జిల్లా స్పెషలిస్ట్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతితో ఆన్-లైన్ లో MD మెప్మా వారికి చేరవలెను. అప్పుడే 1వ తేదీ నాటికి వారికి గౌరవ వేతనము ఇచ్చుటకు వీలవుతుంది.
7. HRPల గౌరవ వేతన మదింపు ఈ క్రింది పేర్కొన్న కార్యక్రమాల అమలు ప్రాతిపదికన మరియు నిష్పత్తిలో చేసి ప్రాజెక్ట్ డైరెక్టర్లు MD, మెప్మా వారికి నివేదించ వలెను..

| క్ర. సం. | కార్యక్రమము | టార్గెట్ | వెయిటేజి మార్కులు |
|---|---|---|---|
| 1. | ఒక్కొక్క మాస్ కు ఒక సమావేశము నెలకొకసారి ఖచ్చితముగా జరుపాలి. రోజుకి ఒక ఎస్.ఎల్.ఎఫ్. లోని రెండు మాస్ లకు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించవలెను (15 ఎస్.ఎల్.ఎఫ్.లలోని 30 మాస్ ల సమావేశాలు) | 30 మాస్ లు | 20 |
| 2 | పుస్తక నిర్వహణను సమావేశములోనే రాయాలి. 3 రిజిస్టర్లలో సూచించిన విధముగా అన్ని వివరాలను పొందుపరచాలి. | 30 మాస్ లు | 20 |
| 3 | ULB పరిధిలో నెలవారీ జరుగు హెల్త్ క్యాంపునకు సంబందిత ప్రాంత ప్రజలనుండి ఆయా వ్యాధులకు సంబందించిన వారిని హాజరగునట్లు చేయాలి మరియు హెల్త్ క్యాంపులలో గుర్తించిన దీర్ఘకాళిక వ్యాధిగ్రస్తులను సూచించిన ఆసుపత్రులకు పంపాలి మరియు వారిని ఫాలో-అప్ చేయాలి. | 1 హెల్త్ క్యాంపుకు హాజరుకావలెను | 15 |
| 4 | మాస్ పరిధిలో నెలకు ఒకసారి జరుగు పట్టణ ఆరోగ్య మరియు పౌష్టికాహార దినోత్సవము (UHND) కార్యక్రమాలకు హాజరవ్వాలి, మరియు సంబంధిత మాస్ సభ్యులను మరియు బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు మరియు ఇతర రోగ గ్రస్తులను తీసుకెళ్ళి వైద్యం చేయించాలి మరియు సంబంధిత రిజిస్టర్ ను క్రమముగా నిర్వహించాలి. | 1 UHND | 15 |
| 5 | మాస్ ల పరిధిలో ఉన్న ప్రతీ మునిసిపల్ స్కూల్ నందు, హాస్పిటల్ నందు, రద్దీ ప్రాంతాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఒక్కొక్క న్యూట్రి-షాప్ ను | 4 న్యూట్రి-షాపుల | 15 |

| క్ర. సం. | కార్యక్రమము | టార్గెట్ | వెయిటేజి మార్కులు |
|---|---|---|---|
| | ఏర్పాటుచేయాలి. నెలకు నాలుగు మరియు సంవత్సరానికి కనీసం 20 న్యూట్రి-షాపులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ కు అవసరమైన సహకారాన్ని అందించి వాటి పురోగతిని క్రమముగా పర్యవేక్షించాలి | సందర్శన | |
| 6 | మాస్ పరిధిలో అనువైన స్థలము ఉన్న ప్రతీ ఎస్.హెచ్.జి. సభ్యురాలి ఇంటిలో టెర్రస్ మరియు కిచెన్ గార్డెన్లను తప్పని సరిగా ఏర్పాటు చేయాలి. 15 ఎస్.ఎల్.ఎఫ్. ల పరిధిలోని స్వయం సహాయక సంఘ సభ్యులలో కనీసం 50% మంది సభ్యుల ఇండ్లలో కిచెన్/టెర్రస్ గార్డెన్లను ఏర్పాటు చేయాలి. | 300 ఇళ్ళు | 10 |
| 7 | రోజుకి ప్రతీ ఆరోగ్య సి.ఆర్.పి. ఆయా ఎస్.ఎల్.ఎఫ్. పరిధిలో రెండు మాస్ ల సమావేశము తరువాత ఆ పరిధిలో క్షేత్ర స్థాయి పర్యటనచేసి ఆరోగ్య కార్యక్రమాల అమలు, అనారోగ్య బాదితుల గుర్తింపు మరియు సంబంధిత అంగన్వాడి, హెల్త్-సెంటర్, పాటశాల మరియు మునిసిపాలిటి తో సమన్వయము ఏర్పాటుచేయాలి. | 10 మంది అనారోగ్య బాధితులు | 5 |
| | | | 100 |

పై కార్యక్రమాలు చేపట్టేలా హెల్త్ రిసోర్స్ పర్సన్ లను ప్రేరేపించి నిరంతరం వారి పనితీరును పరిశీలిస్తూ వారికి సమయానుకూల సమాచారమును అందించి వారి పనిలో మరియు వివిధ శాఖల అనుసంధానంలో చక్కటి తోడ్పాటును అందించేలా జిల్లా హెల్త్ & న్యూట్రిషన్ స్పెషలిస్ట్ ద్వారా చర్యలు తీసుకోవలెను. ప్రతీ నెలా HRP లతో సమీక్షా సమావేశమును ఏర్పాటు చేసి జిల్లాలో నిర్దేశించిన ఆరోగ్యము మరియు పౌష్టికాహార కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యేలా చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించటమైనది.

మిషన్ డైరెక్టర్ 1/11/17

మెప్మా

వరకు:-

పథక సంచాలకులందరికీ, జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పదాదికారులకు.